రూపాయి పతనంతో దేశ ఆర్థిక పరిస్థితి విచ్ఛిన్నం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య ధ్వజం

వివరాలు మెయిన్‌లో..

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 7, డిసెంబర్ -2025 8 పేజీలు

మదనపల్లె జిల్లా ఏర్పాటుకు రంగం సిద్ధం

భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి జిల్లా ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణితో కలసి జిల్లా కలెక్టర్ మదనపల్లి బీటీ కళాశాల, జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల, రెవిన్యూ భవనాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మదనపల్లి జిల్లా ను ప్రకటించిన నేపథ్యంలో కొత్త కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను ఈ నెలాఖరు లోపు ఏర్పాటు చేసి జనవరి 1వ తేదీ నుంచి మదనపల్లి జిల్లా కార్యకలాపాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్, తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, ఎలక్షన్ డిటీ రాఘవ, ఆర్ఐ బాలసుబ్రమణ్యం, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలి

-కడప జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్

-సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా వుండాలి

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : ఒంటిమిట్ట, సిద్ధవటం మండాలను వై.ఎస్.ఆర్.కడప జిల్లాలోనే కొనసాగించాలని పలువురు మెజార్టీ జడ్.పి.టి.సి సభ్యులు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ రెండు మండలాలు కడప నగరానికి సమీపంలో వున్నందున ప్రజల డిమాండ్‌ను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. ఈ మేరకు మెజార్టీ సభ్యుల ప్రతిపాదనలను సర్వసభ్య సమావేశం ఆమోదిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా ప్రజాపరిషత్ చైర్మెన్ ముత్యాల రామగోవిందరెడ్డి ప్రకటించారు. శనివారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ముత్యాల రామగోవిందరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి కడప జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్మెన్ ముత్యాల రామగోవిందరెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా వుండి ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలని కోరారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు, వైద్య సదుపాయాలు అందరికి అందేలా చూడాలన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరదరాజులురెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కె నాగరాజును ప్రశ్నించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుననామని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ పి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా వుందని, ప్రజలు కుక్కకాటుకు బారిన పడుతున్నారన్నారు. పి.హెచ్.సి.లలో అవసరమైన మందులు నిల్వ వుంచాలని కోరారు. ఎమ్మెల్సీ బి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పి.హెచ్.సిలలో ఆరోగ్య సిబ్బంది సరైన సమయానికి విధులకు హాజరయ్యేలా అలాగే అన్ని వేళలా స్టాఫ్ నర్సులు అందుబాటులోవుండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గత సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యల పై ఏలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. చాలా మంది సభ్యులు ప్రస్తావించినసమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఎమ్మెల్సీలు పి రామసుబ్బారెడ్డి, ఎం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల పరిస్థితి కష్టతరంగా మారిందని, ప్రకృతి వైపరీత్యాలు ఒక వైపు, కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలులేక తీవ్రంగా నష్టపోతు

2లో

పంటల బీమా గడువు రెండు వారాలే...

- ఊపందుకున్న వారోత్సవాలు

- ఆసక్తి చూపుతున్న రైతులు

- అందుబాటులో అధికారులు

విశాలాంధ్ర-పులివెందుల: జిల్లావ్యాప్తంగా జరుగుతున్న బీమా వారోత్సవాలు ఒక్క సారిగా ఊపందుకున్నాయి. కార్యక్రమాలు ఏర్పాటు చేసిన మండలాల్లో పంటలకు బీమా చేయించుకునేందుకు రైతులు ఉత్సాహం చూపుతున్నారు. ఇక రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బీమా గడువు కూడా ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించారు. అంటే రెండు వారాలు మాత్రమే గడువు ఉండటంతో అధికారులు కూడా అందుబాటులో ఉంటున్నారు. ఈ బీమా వారోత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి.

పంటల బీమా అంటే ఏమిటి?

పంటల బీమా అనేది ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం జరిగినప్పుడు రైతులకు ఆర్థిక రక్షణ అందించే పథకం. గతంలో వర్షాలు తగ్గిపోవడం, పైపొరలో సాగు తగ్గడం, ఒక ఏడాది పండితే మరో ఏడాది నష్టాలు రావడం వంటి పరిస్థితే ఈ పథకాలకు కారణం. 2016 ఫిబ్రవరిలో కేంద్రం ప్రారంభించిన 'ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన' ఇప్పటికీ కొనసాగుతోంది. ప్రీమియం రైతు చెల్లించే భాగం తక్కువ. మిగతా భారీ మొత్తాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. గాలివానలు, వర్షాభావం, వరదలు, పురుగు వ్యాధుల వల్ల నష్టాలు కూడా బీమా పరిధిలోకి వస్తాయి.

రీఫ్‌కే పరిమితం కాదు..ఇప్పుడు రబీలోనూ బీమా

ఇప్పటి వరకు పంటల బీమా ప్రధానంగా ఖరీఫ్ సీజన్‌కే పరిమితం. కానీ రైతుల పరిస్థితులను పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం రబీ సీజన్లోనూ బీమా సౌకర్యం అందుబాటులోకి తెచ్చింది. ప్రీమియం చెల్లించే గడువు ఈ నెల 15వ తేదీ వరకు ఇచ్చింది. పంట రుణం తీసుకున్న రైతులతో పాటు రుణం లేని రైతులు కూడా పద్ధతి ప్రకారం ప్రీమియం చెల్లించి బీమా పొందవచ్చు. అయినా ఈ విషయంపై గ్రామస్థాయికి అవగాహన చేరకపోవడం ప్రధాన సమస్యగా మారింది.

రైతులలో అవగాహన పెంచాల్సిన అవసరం

ఈ పథకం నిజంగా రైతు కోసం రూపొందించినదే. కానీ గ్రామోధ్యోగులు, వ్యవసాయ అధికారులు, బ్యాంకులు, రైతు సంఘాలు కలిసి అవగాహన కల్పించకపోతే బీమా వారోత్సవాల్లాంటి కార్యక్రమాలు పేరుకే పరిమితమైపోతాయి. రైతుల చెమటతోనే అక్షరార్థంలో దేశం తయారవుతోంది. పంట నష్టపోతే కష్టాల్లో కూలిపోయే రైతుకి భీమా ఒక భరోసా గోడ. కాబట్టి బీమా పథకాల ప్రయోజనం రైతు ఇంటి ముఖద్వారం దాకా చేరేలా సంస్థలు సర్కారు అధికారులురైతులు కలిసి ముందడుగు వేయాల్సిన సమయం ఇదే. ఈ నెల 15వ వరకే కాకుండా నెలాఖరు వరకు ప్రీమియం చెల్లింపు గడువు పెంచాల్సిందిగా రైతాంగం కోరుతోంది.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర-గాలివీడు : రాష్ట్ర రైతాంగ సంక్షేమం,వారి అభివృద్దే కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా,క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం గాలివీడు మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టులో చేప పిల్లల వదిలే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతాంగాన్ని ద ృష్టిలో ఉంచుకుని అన్నదాత సుఖీభవాతో పాటు పంచసూత్రాల ఆధారంగా లాభసాటి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి తగిన పంటల సాగుకు రైతులకు ముందస్తు సమాచారాన్ని అందిస్తూ అధిక దిగుబడుల దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. వెలిగల్లు ప్రాజెక్టు నుంచి గాలివీడు,రామాపురం, లక్కిరెడ్డిపల్లి, సంబేపల్లి, రాయచోటి రూరల్, చిన్నమండెం మండలాలకు త్రాగునీరు సరఫరా చేయడానికి రూ.350 కోట్లతో జల్జీవన్ పనుల టెండర్లు పూర్తయ్యాయని,త్వరలో పనులు ప్రారంభమవుతాయని ప్రకటించారు.రాబోయే 16 నెలల్లో జల్జీవన్ పనులు పూర్తిచేసి ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా అందజేస్తామని చెప్పారు.మోడల్ స్కూల్ మంజూరైనప్పటికీ వైసీపీ నిర్లక్ష్యంతో నిర్మాణం జరగలేదని,దీంతో పేద

2లో

కడప జిల్లాలోనే కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)
న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిన అవసరం వుందన్నారు. ముఖ్యంగా అరటి, ఉల్లి పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. .పంటలను పొలాల్లోనే వదిలేస్తున్నారన్నారు.

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరదరాజులురెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు వ్యవసాయసాగు, ఎరువుల యాజమాన్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అధిక మోతాదులో ఎరువులు వాడటం కూడా అనేక అనర్థాలకు దారితీస్తుందని, వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను తర్వాత జరిగే సర్వసభ్య సమావేశం లోపు పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో కేవలం ఎగుమతులకు మాత్రమే ఉపయోగపడే కె.పి ఉల్లి రకం పంటను ఈసారి అధికంగా పండించడం జరిగిందన్నారు. బంగ్లాదేశ్, సౌత్ ఈస్ట్ దేశాలకు కొన్ని విదేశాంగ ఎగుమతుల సమస్యల కారణంగా ఎగుమతులు ఆగిపోవడం జరిగిందన్నారు. కె.పి రకం అధిక దిగుబడిని నిల్వచేసే కాకపోవడంతో కొంత మేర రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా రైతులు తాము పండించిన పంటలను అమ్ముకోవడానికి అవసరమైన మార్కెటింగ్ వ్యవస్థ పై కూడా అవగాహన పెంపొందించు కోవాలన్నారు. జిల్లాలో ప్రధాన ఉద్యాన పంట అయిన అరటి పంట కూడ మరో నెలలో దిగుబడి అందే అవకాశం వుందని, ఒక వారం పాటు ట్రేడర్స్ ద్వారా కొనుగోలు చేయనున్నామన్నారు. స్థానికి మార్కెట్‌తో పాటు దేశ, విదేశీ మార్కెటింగ్ అవాశాలను తెలుసుకుని లాభదాయకంగా అమ్మకాలు చేపట్టాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ కడప జిల్లాను అభివృద్ధి పథంలోనడిపించాలన్నారు. ఈ సమావేశంలో గిట్టుబాటు ధర లేక నష్టపోయిన ఉల్లి, అరటి రైతులను ఆదుకునేందుకు, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా వున్న వివిధ రకాల పోస్టులను పూరించేందుకు,పలువురు సభ్యుల తీర్మాణాల ప్రతిపాదనలను సర్వసభ్య సమావేశం ఆమోదిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా ప్రజాపరిషత్ చైర్మెన్ తెలిపారు. ఈ సమావేశంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డి.సి.ఎం.ఎస్ చైర్మెన్ జయప్రకాష్, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ ఓబులమ్మ, జడ్.పి.టి.సి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)
విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని విమర్శించారు.త్వరలోనే మండలానికి మోడల్ హైస్కూల్ మంజూరు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.గ్రామాల్లో సచివాలయ సిబ్బంది తమ విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని పలువురు నాయకులు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన మంత్రి,డ్యూటీకి సక్రమంగా హాజరుకాని ఉద్యోగులకు నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. 4.50 లక్షల చేప పిల్లలను ప్రాజెక్టులో వదిలారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,జిల్లా మత్స్యశాఖ అధికారులు సుస్మిత,సుబ్బ నరసయ్య, మోహన్, ఫిషర్‌మెన్ నాయక్ రామాంజలు, పాల్గొన్నారు.

సివిల్ సప్లై సిపిఐ శాఖ అంబేద్కర్‌కి నివాళి

విశాలాంధ్ర-మదనపల్లి :సివిల్ సప్లయ్ సీపీఐశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించింది. సందర్భంగా సివిల్ సప్లై శాఖ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. కృష్ణప్ప మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మాధవ్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తిరుమలప్ప, ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి సాయికిరణ్, సివిల్ సప్లై యూనియన్ కార్యదర్శి గంగులప్ప సివిల్ సప్లై హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె జిల్లా ఏర్పాటు చారిత్రాత్మకం : ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి జిల్లా ఏర్పాటు చారిత్రాత్మక అధ్యాయమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం మదనపల్లె జిల్లా సాధనకై శ్రమించిన ఉద్యమకారులను ఆర్టీసీ 1, 2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్, బాస్ వ్యవస్థాపకులు పీటీఎం శివప్రసాద్, ఆర్టీసీ 1, 2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి, గృహ నిర్మాణ సహకార సంఘం రెడ్డి షంషీర్‌లు హాజరయ్యారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మదనపల్లి జిల్లా ఏర్పాటుకై జరిగిన ఉద్యమం, ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించి కూట మి ప్రభుత్వం మదనపల్లెని 27వ జిల్లాగా ప్రకటించిందన్నారు. ఇక్కడి ప్రజల దశాబ్దాల ఆకాంక్ష నెరవేరిందన్నారు.ఎంతోమంది మహనీయులు,మహానుభావులు నడయాడిన నేల మదనపల్లె అని

కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి, రాష్ట్ర ఈయు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి కుమార్, జిల్లా అధ్యక్షుడు సీఏ బాబు, డిపో అధ్యక్షుడు పూల శ్రీనివాసులు, సెక్రటరీ ఎస్.కే.హుస్సేన్, బీసీఎస్ నాయక్, ఎన్.కుమార్, సురేష్, డిపో వన్ జాయింట్ సెక్రటరీ మధు, గ్యారేజీ సెక్రటరీ జాఫర్, నాగరాజ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మినరసయ్య

విశాలాంధ్ర-మదనపల్లి :సీజనల్ వ్యాధుల నియంత్రణ పై వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మినరసయ్య ఆదేశాలు జారీ చేశారు. శనివారం సిటియం పిహెచ్సీని ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది పనితీరు పై అరా తీశారు.ఆస్పత్రిలో ఉన్న సౌకర్యాలను తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూడెంగ్యూ, వైరల్ ఫీవర్, మలేరియా, ఇతర సంక్రమణ వ్యాధుల నియంత్రణపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామ ప్రజల్లో జ్వరం, దగ్గు, తలనొప్పి, నీరసం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయాలన్నారు.నీటి నిల్వలను శుభ్రంగా ఉంచడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం వంటి విషయాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలన్నారు. ఓపి, ఐపి రోగులను శ్రద్ధగా పరీక్షించి, అవసరమైన మందులు అందించాలని,ల్యాబ్ పరీక్షలు, రికార్డుల నిర్వహణలో అలసత్వం ఉండకూడదని ఆదేశించారు. ఏఎన్ఎం, ఆశా లు సమన్వయం తో పని చేయాలన్నారు.

అంబేద్కర్ యుగపురుషుడు

విశాలాంధ్ర-రాయచోటి:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద అంబేద్కర్ ఫ్లెక్సీకి ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు నిలువెత్తు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి టి.ఈశ్వర్, ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయ కులు ఆర్.రామాంజనేయులు,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మండెం.సుధీర్, ఎ.పి వడ్డెర విద్యా వంతుల వేదిక రాష్ట్ర నాయకులు, మేధావుల ఫోరం కన్వీనర్ కె.జీవానందం, రజక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నకృష్ణ ఎమ్మార్పీఎస్ యువ నాయకులు మహేష్ బాబు మహిళావ న్యాయవాది వరలక్ష్మి, ఎమ్మార్పీ ఎస్ నాయకులు నాగయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వజ్రాయుధ రాజ్యాంగాన్ని ప్రజలకు అందించిన అంబేద్కర్ - ఎమ్మెల్యే, చైర్మెన్

విశాలాంధ్ర - రైల్వే కోడూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వజ్రాయుధ రాజ్యాంగాన్ని ప్రజలకు అందించారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ చంద్రశేఖర్, పొన్నాటి వాసుదేవరెడ్డి, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,పోకల మణి, మౌలా పఠాన్, ఎన్ఎస్ఆర్, తిమ్మిశెట్టిపల్లి మణి, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, భువనేశ్వర్, మారెళ్ల రామకృష్ణ సుమంత్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

మదనపల్లెలో సిఐడి అధికారుల సోదాలు

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి జిల్లాలోని మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధం కేసులో ఎ1 నిందితుడు రైస్ మిల్ మాధవ రెడ్డి ఇంట్లో సీఐడి అధికారులు సోదాలు చేపట్టారు. శనివారం వేకువ జాము నుండే అధికారులు మాధవ రెడ్డి ఇంట్లో అనువనువు సోదాలు చేస్తున్నారు. అయితే మాధవ రెడ్డి మాత్రం అందుబాటులో లేడని సమాచారం. ఈ సోదాల్లో తిరుపతి నుండి వచ్చిన సీఐడి డిఎస్పి వేణు గోపాల్, సీఐలు రాజ కుమార్, రంగస్వామి, మదనపల్లె వన్ టౌన్ ఎస్సైలు శివకుమార్, అన్సర్ బాషా తదితరులు పాల్గొన్నారు. కాగా సిఐడి డిఎస్పీ కొండయ్యనాయుడు రొంపిచెర్లలోని మాధవ్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో సోదాలు చేపట్టారు.

ఆదిత్యలో డేటా విజువలైజేషన్‌పై సెమినార్

విశాలాంధ్ర-విశాలాంధ్ర :మదనపల్లెలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ విభాగం ఏఐడీఎస్ "పవర్ బి ఐ ఉపయోగించి డేటా విజువలైజేషన్" అనే అంశంపై ఒక సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఆధునిక డేటా అనలిటిక్స్ సాధనాలపై విద్యార్థుల అవగాహనను పెంపొందించడం, నేటి డేటా-ఆధారిత ప్రపంచంలో అవసరమైన పరిశ్రమ-సిద్ధంగా ఉన్న డేటా విజువలైజేషన్ నైపుణ్యాలతో వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యల, ఏఐ మరియు డిఎస్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. మహమ్మద్ షఫీ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. వారు సమావేశంలో ప్రసంగించారు మరియు అభివ ృద్ధి చెందుతున్న పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా సాంకేతిక సామర్థ్యాలను పొందడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.కె.భాను చంద్ర రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. నిర్వహణ, రిసోర్స్ పర్సన్, అధ్యాపకులు, విద్యార్థుల సహకారం, భాగస్వామ్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ సెమినార్ ముగిసింది, ఈ కార్యక్రమం హాజరైన వారందరికీ చిరస్మరణీయమైన ప్రభావవంతమైన అభ్యాస అనుభవంగా గుర్తించబడింది.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-నందలూరు:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులలుఅర్పించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని బస్టాండ్ సర్కిల్లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమానాలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాసరాజు. టిడిపి నాయకులు మోడపోతుల రాము, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ డివిజన్ కమిటీ మాజీ సభ్యులు నాగ సుబ్బయ్య, జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ కార్యదర్శి అమీర్, కాకి చంద్ర. మాజీ సర్పంచ్ శివప్రసాద్, వార్డు కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సభ్యులు నాయనపల్లి ఆదినారాయణ, ఎముక దుర్గయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ ఇరువురి మురళి, సురేష్.శంకర్ రాజు, తుమ్మాది శివకుమార్, మారయ్య, శివ నరసింహులు, కిరణ్, వెంకటసుబ్బయ్య, పుల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కు ఘనంగా నివాళులు

విశాలాంధ్ర - ఖాజీపేట :భారత ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు,దేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో ఖాజీపేటలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించచారు. ఈ సందరరేగా వెంకటరమణ మాట్లాడుతూ దళితుడి కన్నీరు తుడిచిన ధర్మ యోధుడని కొనియాడారు. అంబేద్కర్ మార్గం నడిస్తే మంచి భవిష్యత్తుతో పాటు భరోసా లభిస్తుందన్నారు. . ఈ కార్యక్రమంలో ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ హాజీ గౌస్, మహేష్, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-కడప : శనివారం ఉదయం కడప స్టేట్ గెస్ట్ గౌస్ లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, కడప జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డిని.. మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

రామన్నూతలపల్లెలో సిఐ పల్లెనిద్ర

విశాలాంధ్ర - లింగాల : కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పులివెందుల రూరల్ సీఐ ఎన్.వెంకట రమణ తన సిబ్బందితో కలిసి శనివారం రాత్రి రామన్నూతలపల్లె గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించినట్టు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో సమావేశమై బిఎన్ఎస్ఎస్, బిఎన్ఎస్ చట్టాల గురించి, వాటి అమలు విధానాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలపై చట్టపరమైన శిక్షలు, రక్షణ చర్యలు ఎలా ఉంటాయో వివరించారు. పల్లెనిద్ర కార్యక్రమంలో లింగాల ఏఎస్సై శేషయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -చిట్వేలి : ఇటు మధ్యకాలంలో అనారోగ్యంతో బాధపడుతూ చిట్వేలి మండలానికి చెందిన గట్టుమీద పల్లె గ్రామానికి చెందిన అద్దంకి సురేష్ (30)అనే యువకుడు అనారోగ్యంతో చికిత్స తీసుకుంటూ వేలూరులో ఆసుపత్రిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు రాజుకుంట నరసింహ ఆ కుటుంబానికి నేనున్నానంటూ భరోసా ఇస్తూ వారికి ధైర్యాన్ని నింపి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న అన్నా అని పిలిచిన తన వంతు సహకారం అందిస్తూ ప్రజల మనసు గెలుచుకుంటూ ప్రతి మనిషి సాటి మనిషికి సహాయం అందించే విషయంలో ఈ చేతితో చేసిన సహకారం పక్క చేతికి తెలియకూడదు అన్నదే అతను ఎంచుకున్న మార్గం. ఈ నేపథ్యంలో మృతి చెందిన అద్దంకి సురేష్ కు చిన్నపిల్లలు ఉండడంతో ఆ కుటుంబంలో మరింతగా కష్టాలను గుర్తించిన ఆ గ్రామ ప్రజలు కూడా రాజుకుంట నరసింహకు సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించినందుకు గట్టుమీద పల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్టుకు 75000 వితరణ

విశాలాంధ్ర -నందలూరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం వద్ద ఉన్న శ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్ట్ శాశ్వత అన్నదాన పథకానికి యద్దల వెంకట నోక్షిత్ పేరు పైన యద్దల విజయ భాస్కర్ కుమారుడు యద్దల శాంతి స్వరూప్ , కోడలు షర్మిల 75000/- రూపాయలను అన్నదాన సేవా ట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్నకు శనివారం అందజేశారు. ఈ సందరరేగా చక్రాల రామసుబ్బన్న మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రస్తుతం రెండు రోజులపాటు రుచికరమైన భోజనాన్ని అందజేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో నిత్యాన్న భోజన పథకానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌమ్యనాథ సేవ ట్రస్ట్ చైర్మన్ యద్దల సుబ్బరాయుడు, ట్రస్టు సభ్యులు పల్లె సుబ్రహ్మణ్యం, చక్రాల సాయినాథ్, వంశీకృష్ణ, పెంచలయ్య, వరదయ్య పాల్గొన్నారు.

హోమ్ గార్డుల సేవలు అభినందనీయం

హోమ్ గార్డుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

హోమ్ గార్డుల 63 వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకల్లో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

విశాలాంధ్ర-కడప : పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ అందరి మన్ననలు చూరగొంటున్న హోమ్ గార్డుల సేవలు అభినందనీయమని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కొనియాడారు. డిసెంబర్ 6 శుక్రవారం 63 వ హోమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం నిర్వహించిన వేడుకలకు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమ్ గార్డుల పెరేడ్ ను పరిశీలించి, గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ హోమ్ గార్డ్స్ వ్యవస్థ పోలీస్ బలగాలకు సహాయకారిగా, ఒక బలం లా ఆవిరభవించిందని, అనంతర కాలంలో పోలీస్ వ్యవస్థలో భాగమయ్యారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్, నేర దర్యాప్తు, కంప్యూటర్ విధుల్లో, ఎక్కడైతే అవసరముందో అన్ని చోట్లా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హోమ్ గార్డ్స్ వల్ల పోలీస్ వ్యవస్థకు మరింత బలం వచ్చిందన్నారు. హోమ్ గార్డ్స్ సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, సమస్యలేమైనా ఉంటే ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దేశ సైన్యానికి సహాయంగా ఉన్నట్లే దేశ ఆంతరంగిక భద్రతకు పోలీసులకు సాయంగా ఉండేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎలాంటి పారితోషికం లేకుండా చేరిన వారితో ట్రాఫిక్ విభాగంలో మొదటిసారిగా సేవలను వినియోగించుకోవడం జరిగిందన్నారు. నిబద్ధత, అంకిత భావం చూసిన తర్వాత 1946 సం. లో బొంబాయి రాష్ట్రంలో హోమ్ గార్డ్స్ ఆర్గనైజషన్ ఉదవించిందన్నారు. జిల్లాలోని హోమ్ గార్డ్స్ ఆర్గనైజేషన్ లో 599 మంది జనరల్ డ్యూటీ హోమ్ గార్డులుగా, 98 మంది ఆన్ పేమెంట్ డ్యూటీ హోమ్ గార్డులుగా విధుల్లో ఉన్నారన్నారు. సివిల్, ఎ.ఆర్ పోలీసులతో సమానంగా హోమ్ గార్డ్స్ పోలీస్ శాఖకు, పోలీసు శాఖతో పాటు అగ్నిమాపక, ఆర్.టి.ఓ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, జైళ్ల శాఖ, టి.టి.డి విజిలెన్స్ తదితర వాటిలో కీలక విధులు నిర్వర్తిస్తూ ఆయా శాఖలకు వెన్నెముకగా నిలిచారని జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ ఒకప్పుడు వాలంటరీ ఆర్గనైజేషన్ గా ప్రారంభమై ప్రస్తుతం హోమ్ గార్డ్స్ సేవలందించని విభాగం లేదంటే అతిశయోక్తి లేదన్నారు. సి.ఎం బందోబస్తు విధుల్లో, తిరుమల, శ్రీశైలం, ఇతర సందరాల్లో క్రమశిక్షణతో, అంకితభావంతో బందోబస్తు విధులను సమర్ధవంతంగా నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ఏ విధులు అప్పగించిన చాలా చక్కగా చేస్తున్నారన్నారు. హోమ్ గార్డ్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు ఎస్.పి (అడ్మిన్) సూచించారు. ఎ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య మాట్లాడుతూ హోమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం ద్వారా హోమ్ గార్డుల ప్రాధాన్యతను, పోలీసు శాఖ కు వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది ' హోమ్ గార్డ్స్ రైజింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీ గా వస్తోందన్నారు. పెరేడ్ అనంతరం పెరేడ్ గ్రౌండ్ నుండి హోమ్ గార్డుల ర్యాలీని ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ఎన్.టి.ఆర్ సర్కిల్, 7 రోడ్లు, పాత రిమ్స్ సర్కిల్, క్రిస్టియన్ లైన్ మీదుగా పెరేడ్ గ్రౌండ్ కు చేరు కుంది.కార్యక్రమంలో ఏ.ఆర్. డి.ఎస్.పి నాగేశ్వర రావు, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, డి.పి.ఓ ఎ.ఓ కె.వి రమణ, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ వైద్యులు డా. రేష్మ, ఆర్.ఐలు శివరాముడు, శ్రీశైల రెడ్డి, టైటస్,సోమశేఖర్ నాయక్, నగరంలోని సి.ఐ లు, ఆర్.ఎస్.ఐ.లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, హోమ్ గార్డులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం

విశాలాంధ్ర -ఖాజీపేట : జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా ప్రతి రైతుతో ప్రకృతి వ్యవసాయం గురించి వివరించి అవగాహన కల్పిస్తామని నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫామింగ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఖాజీపేట మండలం కొత్తపల్లి గ్రామంలో రైతులతో ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని పెద్ద రైతులతో మరియు సర్పంచ్ కలిసి గ్రామంలో పండిస్తున్న పంటల గురించి తెలుసు కొన్నారు. అలాగే ప్రస్తుతం ఎలాంటి వ్యవసాయం చేస్తున్నారు అని తెలుసుకొని రైతులకు ప్రకృతి వ్యవసాయం పైన పురుగులు తెగుళ్లపైన భూసార యాజమాన్యం పైన వివిధ రకాల బహుధాన్య సాగు గురించి అలాగే మనం తిని ఆహారం మరియు భూమి కి ఇస్తున్న ఆహారం గురించి వాటి వలన భూమి మరియు మన ఆరోగ్యాలు ఎలా నష్టపోతున్నాము అనే వాటిపైనా రైతులకు వివరించి గ్రామంలోని రైతుల సమక్షంలో భూసారం పెంచుకునేందుకు ఘనజీవామృతం తయారు చేయించి రైతులు పోల్లాల్లో వాడే విధానం గురించి వివరించడం జరిగినది. అలాగే గ్రామంలో ముఖ్యంగా సర్వే గురించి గ్రామస్తుల రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఘురాం ప్రొఫెసర్ భరత్ కుమార్ మోడల్ మండల్ టీమ్ లీడర్ సందీప్ కుమార్, చంద్రమౌళీశ్వర్ రెడ్డి ట్రైనర్ మేరీ, నరసింహారెడ్డి ఇసీప్స్ నాగేశ్వరీ గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

గ్రామకమిటీ సభ్యులే సైన్యంగా మారాలి

డిసి గోవిందరెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు : గ్రామ కమిటీలు రాబోవు రోజుల్లో వైఎస్సార్సీపీకి తిరుగులేని సైన్యంగా మారాలని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తెలిపారు. మండలంలోని కొండూరు గ్రామంలోని దున్నుతల రాజగోపాల్ రెడ్డి ఫంక్షన్ హాల్లో శనివారం సాయంత్రం వైఎస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దున్ను తల రాజగోపాల్ రెడ్డిఅధ్యక్షతన గ్రామ, వార్డు కమిటీల నియామక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా నిర్మించుకునేందుకే గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. నిఖార్సైన కార్యకర్తలను మాత్రమే కమిటీల్లోకి తీసుకోవాలని సూచించారు. ఇప్పటిదాకా పార్టీ ప్రజల్లో ఉందంటే అందుకు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు, ప్రజల్లో వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఉన్న తిరుగులేని అభిమానం, కార్యకర్తల రెక్కల కష్టమే కారణాలని తెలిపారు. గ్రామ కమిటీలు పార్టీకి మంచిదని అదే విధంగా కార్యకర్తలకూ మంచిదని పేర్కొన్నారు. కమిటీల ఏర్పాటు ఈనెల 19 కల్లా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎం కావడం తథ్యమని గ్రామ కమిటీ అధ్యక్షుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి తెలిపారు. నియోజకర్గంలో ఉగాది నాటికి 12వేల మందికి క్యూ ఆర్కోడ్తో ఉన్న గుర్తింపు కార్డులను అందజేస్తామని పేర్కొన్నారు. ఈనెల 21న వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదినం సందరరేగా కమిటీల సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. రాబోవు రోజుల్లో అన్ని పనులు గ్రామ కమిటీల్లో ఉన్న వారి ద్వారానే జరుగుతాయని తెలిపారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులు సెక్రటరీలను అన్ని విభాగాల అధ్యక్షులను రైతు యువజన విభాగ అధ్యక్షులుగా దున్నుతల వంశీక ృషా?రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులుగా పళ్లెం వెంకట నర్సారెడ్డి, బో విల్లా నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, శివారెడ్డి, సిద్దయ్య, కావ్య, కళ్యాణ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకుడు వజ్ర భాస్కర్ రెడ్డి, కరెంట్ రమణారెడ్డి, రత్నాకర్, మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, బోడపాడు రామసుబ్బారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బాలముని రెడ్డి, బోవిల్ల సూరారెడ్డి, మాధవరెడ్డి, నాగం లక్ష్మీనరసారెడ్డి,బో విల్ల. తిరుపాల్రెడ్డి, బోవిల్ల. పిచ్చి రెడ్డి, మాజీ డీలర్ క ృషా?రెడ్డి భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ నెల్లూరు రోడ్డులో గల డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బద్వేల్ భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బంకా సుబ్బరాయుడు కుప్పాల నరసింహులు పూలమాల అంబేద్కర్ సమర్పించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ శ్రీనివాసులు రామ్మూర్తి రామకోటి రాజుగారు కొలిశెట్టి పవన్ బద్వేల్ శ్రీనివాసులు రామ్మూర్తి తోడేటి సుబ్బయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కలికిరిలో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-కలికిరి : కలికిరి గ్రామం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి హరి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి రమణ కలికిరి మండల అధ్యక్షుడు సతీష్ జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షురాలు గీతాంజలి సి సహదేవయ్య గిరి హరి ఎం సహదేవయ్య సురేష్ జవహర్ అంకయ్య విశ్వనాథ శ్రీను మనీ రత్నమ్మ చంద్ర టీచర్ పాలేటి సందీప్ గుంటయ్య జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఒక వ్యక్తి.. ఒకే ఓటు!

- ప్రక్షాళనకు ఎన్నికల సంఘం కసరత్తు
- ప్రక్షాళన ప్రక్రియ వేగవంతం చేయాలి..
- డిఆర్ఓ మహేశ్వర్ నాయుడు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల : ఓటర్ల జాబితా ప్రక్షాళనకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. వలసలు వెళ్లినవారు, పెళ్లయిన ఆడపిల్లలు, రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం, శాశ్వతంగా వలసలు వెళ్లినవారు, మృతుల పేర్లు జాబితాల్లో నుంచి తొలగించకపోవడంతో ఏటా సంఖ్య రెట్టింపు అవుతోంది. ఈ పొరపాట్లు సవరించి, ఒకరికి దేశంలో ఒకే చోట ఓటు ఉండేలా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2026 తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో అలస్యం.. 2002 జాబితాలో ఉన్న వారి పేర్లు, 2025 జాబితాలో పరిశీలించి, కుటుంబ సభ్యులు అందరూ ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండేలా అంతర్జాలంలో నమోదు చేస్తారు. 2026 జనవరి నాటికి బి ఎల్ వోలు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల వారీగా ప్రక్రియ పూర్తి చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం, పట్టణాల్లో 90 శాతం మ్యాపింగ్ పూర్తిచేయాలనేది ఆదేశం. కానీ నత్త నడకన సాగుతోంది. జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో ఈ ప్రక్రియ వేగవంతంగా సాగడం లేదు. త్వరితగతిన పూర్తి చేసేందుకు నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు బి ఎల్ వో లకు చెబుతున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. గడువులోపు పూర్తి చేయాలి.. డి ఆర్ ఓ మహేశ్వర్ నాయుడు.. గ్రామాలు, పట్టణాల్లో ఓటర్ల జాబితాల ప్రక్షాళన ప్రక్రియ వేగవంతం చేయాలని బి ఎల్ వో లను డిఆర్ఓ మహేశ్వర్ నాయుడు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో శనివారం బి ఎల్ వోలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ ఇందుకు సంబంధించి పలు సూచనలు చేశారు. బోగస్ ఓట్లను తొలగించి ఒకరికి ఒకే చోటనే హక్కు ఉండేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. పెళ్లయిన ఆడపిల్లలు, వలస వెళ్లిన వారి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఇచ్చిన గడువులోపు మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని డిఆర్ఓ ఆదేశించారు. బి ఎల్ వో లు క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా ఈ వ్యవహారం పూర్తి చేయాలని మహేశ్వర్ నాయుడు సూచించారు. సమావేశంలో తహసిల్దార్ శోభన్ బాబు, ఎంపీడీవో వెంకటరమణయ్య, బి ఎల్ వో లు, ఎలక్షన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయం

విశాలాంధ్ర- సింహాద్రిపురం : గ్రామ పంచాయతీల అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయమని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నంద్యాల పల్లె గ్రామంలో నూతనంగా రూ.32 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణపనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథరెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ జోగి రెడ్డి, మండల టిడిపి నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంపతి కోట గ్రామంలో స్వామిత్వ గ్రామసభలు

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: మండలంలోని సంపతి కోట గ్రామంలో సర్పంచ్ రెడ్డప్ప అధ్యక్షతన స్వామిత్వ గ్రామసభ శనివారం జరిగింది. గ్రామ కంఠంలో ఇండ్లు స్థలాలకు అర్హులైన యజమానులకు ప్రాపర్టీ కార్డుల జారీకుముందు అభ్యంతరాలను స్వీకరణ చేయనుంది. ఇందుకోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో స్వా మిత్వ గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, రెవిన్యూ సర్వే శాఖలు సంయుక్తంగా గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంది. అయితే పంచాయతీ అధికారులు గ్రామ నిర్వహిస్తున్నారు. గ్రామ సభకు అన్ని శాఖల అధికారులు హాజరవుతున్న రెవెన్యూ శాఖ అధికారులు మాత్రమే గైర్హాజరవుతున్నారు. ఎంపీడీవో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకం స్వామిత్వ కార్యక్రమం అన్నారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి నాగరాణి, మాజీ సింగల్ విండో చైర్మన్ సంపతి కోట కిట్టన్న, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వాజపేయి విగ్రహ ప్రతిష్టను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: మాజీ ప్రధాన మంత్రి వాజపేయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిజెపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి కార్యకర్తలను కోరాడు. స్థానిక రామాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈనెల 14వ తేదీన మదనపల్లి పట్టణం అన్నమయ్య సర్కిల్ నందు మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజపేయి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొత్తకోట శ్రీకాంత్, నాయకులు గోల్డెన్ రమణారెడ్డి, గోరంట్ల రమేష్, మల్లెం శివయ్య, రామచంద్ర, రెడ్డప్ప రెడ్డప్ప రామకృష్ణ, రామకృష్ణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర- పీలేరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్ పిఎస్, ఎం ఎస్ పి, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల నాయకత్వంలో శనివారం పీలేరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్సీ అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిన్నరకే తుప్పు పట్టిన పంచలోహ విగ్రహాలు

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: పిటిఎం లోని సంత బజారులో నూతనంగా నిర్మించిన ఆలయానికి దేవాదాయ శాఖ వారు ఇచ్చిన పంచలోహ విగ్రహాలు ఏడాదిన్నరకి తుప్పు పట్టడంపై భక్తులు విస్మయం వ్యక్తం చేశారు. సంత బజార్లో మూడు సంవత్సరాల క్రితం నూతనంగా సొంత నిధులతో ఆలయాన్ని నిర్మించుకున్నారు. ఏడాదన్నరకితం రాముడు, లక్ష్మణుడు, సీతాదేవి అమ్మవారు, హనుమంతుడు దేవుడి పంచలోహ విగ్రహాలను రూ.45578 చెల్లించి పంచలోహ విగ్రహాలను కొనుగోలు చేశారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టీటీడీ దేవస్థానం తిరుపతి వారి నుండి విగ్రహాలను తీసుకున్నారు. వీటి కొనుగోలు మొత్తం1 లక్ష 50 వేల 500 రూపాయలు పి టి యం భక్తులు వాటా కింద రూ.45,578 చెల్లించి విగ్రహాలు తెచ్చుకున్నారు. పంచలహ విగ్రహాలను పూజల నిమిత్తం బయటకు తీసి చూడగా విగ్రహాలు తుప్పు పట్టడం తో పాటు రంధ్రాలు ఉండడం గమనించి గ్రామస్తుల దృష్టికి తీసుకొచ్చారు. ఏడాదిన్నర కూడా గడవకముందే విగ్రహాలు తుప్పు పట్టడం పై అధికారులు నాసిరకం విగ్రహాలు ఇచ్చారేమో అని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

చదువు గొప్పతనం జీవితానికి వెలుగుబాట

విశాలాంధ్ర- పీలేరు : చదువు గొప్పతనం జీవితానికి చాలా ముఖ్యమైనది, ఇది ఆర్థిక స్థిరత్వం, సమాజంలో గౌరవం, మరియు మంచి భవిష్యత్తును అందిస్తుందని దాత, ప్రముఖ పారిశ్రామిక వేత్త దశరథ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చంద్రగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నూతన తరగతిగదులు దాత దశరధ రెడ్డి మాట్లాడుతూ చదువును నిర్లక్ష్యం చేస్తే జీవితంలో తీరని నష్టం జరుగుతుందని, చదువు ద్వారా మంచి దారిలోకి వెళ్ళ వచ్చని అన్నారు. అనంతరం దాత దశరధ రెడ్డిడీ,జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధి కారి, జిల్లా రీజనల్ ఇన్స్పెక్షన్ అధికారి ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి,, ఇంచార్జి ప్రిన్సిపాల్ రమణ, సీనియర్ అధ్యా పకులు వి. సి. ప్రసాద్, రెడ్డి రాణి, లావణ్య, సుమిత్ర,శ్రీ వాణి, అన్న పూర్ణ, మాధురి, రాధా కుమారి, రామ తులసి, సుగుణ మాధవ్, మాధవ రావు సంధ్య, షర్మిల, వాసంతి శాలువాతో సత్కరించి, మెమంటో అందజేశారు.

బాల్య వివాహ ముక్త్ భారత్

విశాలాంధ్ర- పీలేరు : జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల అవగాహనా కార్యక్రమం ని స్థానిక ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షల్ స్కూల్లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట రవి కుమార్, సూపర్ వైజర్,డీసీపియు సోషల్ వర్కర్ లావణ్య, స్థానిక వర్కర్స్ స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ రికార్డులను స్వాధీనం చేసుకున్న ఎంపీడీవో

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: మండలంలోని బూర్లపల్లె సచివాలయ పంచాయతీ రికార్డులను శనివారం ఎంపీడీవో ప్రతాపరెడ్డి స్వాధీనం చేసుకున్నాడు. వివరాలు గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్న కృష్ణ ప్రసాద్ విధులు ముగించుకుని సొంత గ్రామం సత్యసాయి జిల్లా సోమందేపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఆగస్టు 27వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కార్యాలయం తాళాలు లేకపోవడంతో ఎంపిడిఓ ప్రతాపరెడ్డి, కార్యదర్శి రంగారెడ్డి, సర్పంచ్ సుబ్బిరెడ్డి, గ్రామ వీఆర్వో రత్నమ్మ గ్రామ పెద్దల మధ్య కార్యాలయానికి వేసిన తాళం పగలగొట్టి కార్యాలయం లోని రికార్డులను వీఆర్వో సమక్షంలో ఇంచార్జ్ కార్యదర్శి రంగారెడ్డి రికార్డులను స్వాధీన పరుచుకున్నాడు.

వయోవృద్ధులుకోసం లైబ్రరీ దాతృత్వం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పట్టణంలో చరిత్ర కలిగిన లైబ్రరీలో ఎందరో పాఠకులు విచ్చేస్తుంటారు. అందుకు వయోవృద్ధులు లైబ్రరీ కి రావాలంటే అతి కష్టంగా ఉండడంతో అక్కడ పనిచేసే లైబ్రరీ అమర్నాథ్ తన సొంత నిధులతోనే మెట్లను ఏర్పాటు చేశారు దీంతో వయోవృద్ధులు పాఠకులు అభిమానులు లైబ్రరీ అమర్నాథ్ దాతృత్వానికి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ ఏడిఏ

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: సామాజిక తనిఖీల్లో భాగంగా శనివారం వ్యవసాయశాఖ ఏడిఏ రమణరావు, వ్యవసాయ శాఖ అధికారి ప్రేమలత మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత మందులు, ఎరువులు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని దుకాణం దారులను హెచ్చరించాడు.

బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘన నివాళి

విశాలాంధ్ర-బి కొత్తకోట: స్థానిక జ్యోతి బస్టాండు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి " 69వ వర్ధంతి నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. భారతీయ అంబేద్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పూలమాలలతో అలంకరించి, మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బి కొత్తకోట సీఐ గోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ గంగాధర్, బాసునాయకులు సింగన్న,సచిన్, పలక వెంకటేష్, మాధవ,గణేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నా, భవాని వెంకటేష్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు పలక రవి మాల మహానాడు నాయకులు రసింహులు, సంకు సబ్బీ ,శంకర,రామాంజి, వెంకటేష్,సీను, మోటుకు సురేంద్ర, నక్కా మహేష్, నాయకులు సిపిఐసలీం, టీడీపీ మస్తాన్,మున్నా పాల్గొని ఘనంగా నివాళి అర్పించారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-కడప : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, కడప జిల్లా వారి పరిధిలోని జాతీయ ఆరోగ్య పథకం నేషనల్ హెల్త్ మిషన్)లోని యూపీహెచ్సి ప్రోగ్రామ్‌లో పనిచేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకపు ప్రకటన నంబర్ 02/2025 నకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల యొక్క ప్రొవిజినల్ మెరిట్ జాబితాను www.kadapa.ap.gov.in వెబ్సైట్‌లో ఉంచినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు తెలిపారు. మెరిట్ జాబితాపై అభ్యర్థుల అభ్యంతరాలను జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి కడప కార్యాలయంలో ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల స్వయంగా అందజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు తెలిపారు.గడువు తర్వాత వచ్చిన అభ్యంతరాలను ఎట్టి పరిస్థితుల్లో పరిగణించబడమని ఆయన పేర్కొన్నారు.

కడపలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి మరో విడత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శనివారం ద్వారకా నగర్ లోని వారి కార్యాలయం నందు 29 మంది లబ్ధిదారులకు రూ. 22,49,916/- విలువైన చెక్కులను స్వయంగా అందజేశారు. కడపలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటున్నారు. ఇప్పటి వరకు కడప నియోజకవర్గంలో మొత్తం 351 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా దాదాపు రూ. 3.5 కోట్ల ఆర్థిక సాయాన్ని మంజూరు చేయించడం జరిగిందన్నారు. పేదల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని ఆమె ఈ సందఠరేగా తెలియజేశారు.

మలబార్ గోల్డ్ లో బ్రైడ్స్ ఆఫ్ ఇండియా ఎడిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విభిన్నమైన భారతదేశ వివాహ వారసత్వాన్ని వేడుక చేసుకుంటూ, 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' 15వ ఎడిషన్ ప్రచారాన్ని శనివారం మలబార్ గోల్డ్ డైమండ్స్, కడప షోరూమ్‌లో ఆవిష్కరించారు.మలబార్ గోల్డ్ మహిళా ఖాతాదారులు సరికొత్త ఆభరణాలు ధరించి,పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కోటిరెడ్డి సర్కిల్ స్టోర్ హెడ్ లిసన్ సత్యన్, అసిస్టెంట్ స్టోర్ హెడ్ జబిన్,మార్కెటింగ్ హెడ్ ఇషాక్ బాషాలు మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి వధువు, తన భావోద్వేగాల ప్రపంచంలో విహరిస్తూ ఉంటుంది. ఆమె చూస్తూ పెరిగిన ఆచారాలు, ఆమె చుట్టు ఉన్న సంస్కృతి, ఆమె మదిలో నిక్షిప్తమైన జ్ఞాపకాలు,ఆమె జీవితంలోని అత్యంత ముఖ్యమైన రోజులలో ఆమె గుర్తింపులో కీలక పాత్ర పోషించే ఆభరణాలు తమ వద్ద లభిస్తాయని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' 15వ ఎడిషన్ ప్రచారాన్ని మలబార్ గోల్డ్ , డైమండ్స్ శనివారం ఆవిష్కరించింది. భారతదేశంలో ఎంతో పెద్దదైన దేశ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే బ్రైడల్ ప్రాపర్టీల్లో ఇదొకటి. ఈ ఏడాది ఈ ఎడిషన్లో మొత్తం 22 మంది వధువులు, 10 మంది ప్రముఖులు ఎన్టీఆర్, కార్తి, ఆలియా భట్, కరీనా కపూర్ ఖాన్, అనిల్ కపూర్, శ్రీనిధి శెట్టి, రుక్మిణి మైత్ర, సబ్యసాచి మిశ్రా, ప్రార్థన బెహేరే, మనసి పారేఖ్ పాల్గొనడంతో ఈ ప్రచారం స్థాయి, వైవిధ్యం భావోద్వేగ గాఢత ప్రతిబింబిస్తాయి. మలబార్ గ్రూపు ఆర్జిస్తున్న లాభాల్లో 5 శాతం మొత్తాన్ని ఆయా దేశాల్లో సామాజిక సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తుందని వారు తెలిపారు.

శ్రీ భువనగిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని భువనగిరి పల్లెల్లో వెలసిన లక్ష్మి నరసింహ స్వామిని శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి కె. శ్రీనివాసులు రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు వారికీ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి స్వామిని దర్శింపజేశారు. ఆలయ అర్చకులు హైకోర్టు జడ్జి గోత్ర నామాలతో అర్చన, అభిషేకం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అహల్లాదకరమైన కొండపై వెలసిన భువనగిరి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం పురాతన పుణ్యక్షేత్రమని ఇక్కడ ఉన్న స్వామివారు చాలా మహిమ కలిగిన దేవుడన్నారు. రాజంపేట జిల్లా జడ్జి ఎస్. ప్రవీణ్ కుమార్, కడప జిల్లా జడ్జి యామిని,రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కేశవ రావు, జూనియర్ సివిల్ జడ్జి పి. రాజన్ ఉదయ్ ప్రకాష్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, తాసిల్దార్ పీర్ మున్ని, రాజంపేట అర్బన్ సిఐ నాగార్జున స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పీడిత ప్రజల హక్కుల ఉద్యమ సూరీడు అంబేద్కర్

విశాలాంధ్ర- పీలేరు :ప్రపంచంలోని పీడిత ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన పోరాట యోదుడు భారత రత్న "డాక్టర్" బాబా అంబేద్కర్ 69 వర్ధంతి పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహనికి భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షలు జెట్టి మల్లికార్జున పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

పటేల్ జయంతి వసంతోత్సవాలు

విశాలాంధ్ర-పీలేరు : మై భారత్ కడప ఆధ్వర్యంలో సర్దార్‌ప150 కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా పీలేరులో ఐక్యతా ర్యాలీను ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వసంతోత్సవాల్లో భాగంగా స్థానిక పంచా యతీ కార్యాలయం నుండి క్రాస్ రోడ్ సర్కిల్ వరకు ఐక్యత ర్యాలీను నిర్వహించారు.పీలేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకరయ్య, మై భారత్ కడప జిల్లా యువజన అధికారి బి ప్రదీప్ కుమార్, డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి, రాయల సుధాకర్ లు వహించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ :చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెరగని ముద్ర వేసుకున్నారని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బైపాస్ కూడలిలోని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్ణాటకం చంగల్ రాయుడు, పట్టణ అధ్యక్షులు మనీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్బాష, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎస్సీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షుడు కంచుపాటి బాబు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డితో కలిసి స్థానిక జిల్లా వైసీపీకార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్, కార్పొరేటర్లు బసవరాజు, త్యాగరాజు, కే బాబు, అజ్మతుల్లా, కో ఆప్షన్ సభ్యురాలు మరియలు,జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి షిండే రవి, మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్, నాగరాజు, అంగన్వాడి నగర అధ్యక్షురాలు చైతన్య, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షఫీ, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బాదుల్లా,నాయకులు సాంసంగ్, రహీం, సలీం సాహెబ్, సంపత్ కుమార్, సలీం, అజయ్,మహిళా నాయకులు రత్నకుమారి, శ్రీదేవి, సుజిత,తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం..

విశాలాంధ్ర -రాజంపేట: ఆకలితో ఉన్నవారికి అన్నదానమే మహాదానమని నన్నం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఊటుకూరు గ్రామానికి చెందిన ఆయన తన తండ్రి నన్నం భూపతి పదవ వర్ధంతి సందర్భంగా శనివారం రాజంపేట పట్టణ పరిధిలోని రైల్వే స్టేషన్, ఆర్టిసి బస్టాండ్ తదితర ప్రాంతాలలోని నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నన్నం శ్రీనివాసులు మాట్లాడుతూ తన తండ్రి భూపతి అంబేద్కర్ ఆశయనతన తండ్రి భూపతి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎన్నో పోరాటాలు చేశారని, తాను కూడా తన తండ్రి అడుగుజాడల్లోనే నడిచేందుకు సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ప్రతి ఏడు తన తండ్రి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర-బి.కోడూరు : పోరుమామిళ్ల పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.టిడిపి నాయకులు శంకర్, మౌలాలి, మాజీ సైనికులు శేఖర్ రెడ్డి, రామయ్య, సత్యం సద్దాం కొండ నరసింహారెడ్డి రామారావు పీరయ్య, పీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలంలోని రేకలకుంట పంచాయతీ సమీపంలోని జెడ్ కొత్తపల్లి వద్ద బద్వేలు మైదుకూరు జాతీయ ప్రధాన రహదారి వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు లారీలు ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు సమాచారం మేరకు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని చికిత్స మేరకు మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కొరకు కర్నూలు ప్రభుత్వం హాస్పిటల్ కి తరలించినట్లుగా ఆ వ్యక్తి మైదుకూరు పట్టణానికి సాయినాథ్ పురం కాలనీ చెందిన అబ్రహంగా గుర్తించినట్లు సమాచారం తెలిసింది.

అంబేద్కర్ వర్ధంతికి ఘన నివాళులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రము పరిధిలో ప్రభుత్వ కార్యాయల వెళ్లే ప్రధాన రహదారిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎం ఈఎఫ్ మండల అధ్యక్షులు కొడవటిగంటి గురవయ్య ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నారాయణ, మండల అధ్యక్షులు జ్ఞానేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏయస్ఐ వేదనాయకం, రిటైర్డ్ లైబ్రేరియన్ దేవ సహాయం, ఉపాధ్యాయులు మీనాకుమారి, సభ్యులు బాస్కర్, విజయరావు, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవాలి :టిడిపి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి శనివారం కడప కలెక్టర్ కార్యాలయంలోని విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మురికినాటి శ్రీధర్, పాలకొండ దేవస్థాన చైర్మన్ బురెడ్డి రెడ్డయ్య యాదవ్ ,నగర అధ్యక్షులు పఠాన్ మన్సూర్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శి ముక్కర సుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాస్, నగర కార్యదర్శి కోనేటి వెంకటేష్ 19వ డివిజన్ ఇంచార్జ్ ధార రంజిత్, జనసేన నాయకులు తుంగ రమణయ్య, జివి రమణ, 7వడివిజన్ మాజీ కార్పొరేటర్ గొంటు ముక్కల చిన్నబాబు, 47వ డివిజన్ ఇంచార్జ్, రెడ్డిహుస్సేన్ 183 బూత్ ఇంచార్జ్ బోనం అబ్రహాము, గంగరాజు, సత్తి వేలు, పసుపులేటి శ్రీనివాసులు,, నంద్యాల వేణుగోపాల్, గజ్జెల సాయిపాల్గొన్నారు.

ప్రతి డ్రైవరు లైసెన్స్ కలిగి ఉండాలి :ఎస్సై శివప్రసాద్

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరి లైసెన్స్ కలిగి ఉండాలని మైనర్ తీరని వారు ఆటోలను నడుపుతున్నారని దీంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి ఆటోలు నడిపిన లైసెన్స్ లేని వారు కూడా రోడ్లపైకి వస్తున్నారని ప్రతి డ్రైవర్ కు లైసెన్స్‌తో పాటు పోలీసులు నిబంధనలను తప్పక పాటించాలని ఆటోకు మించి ప్యాసింజర్లను ఎక్కించు కోవడం మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు ఉంటాయని బ్రహ్మంగారిమఠం ఎస్సై శివ ప్రసాద్ ఆటో డ్రైవర్లకు సూచనలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనల డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ దార్శనికుడు డా. బి.ఆర్. అంబేద్కర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని కడప నగరంలోని సోనియా నర్సింగ్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి అంబేద్కర్ నేషనల్ విజన్ ట్రస్ట్ చైర్మన్ లోకేష్, కళాశాల కరస్పాండెంట్ భవనాసి శివప్రసాద్, రమణ, ఇరగయ్య, అడ్వకేట్ శ్రీనివాసులు, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు.

అందరికీ విజ్ఞానాన్ని అందించడమే అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బాబాసాహెబ్ అంబేద్కర్ కోటిరెడ్డి సర్కిల్లో అంబేద్కర్ వాదులు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నేషనల్ విజన్ ట్రస్ట్ ప్రతినిధులు లోకేష్, భవనాసి శివప్రసాద్, రమణ, సాంసన్, వేణుగోపాల్ నాయక్, వినోద్ కుమార్, దివాకర్ శేఖర్ గల్స్ జెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రిపాట నాగరాజు, శంకరయ్య, సూర్య ప్రకాష్ రావు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



విశాలాంధ్ర-బి.కోడూరు : పోరుమామిళ్లలో, ఘనంగా అంబేద్కర్ వర్ధంతిని జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి ఆదేశాలతో పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు అన్వర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ కార్యకర్తలు ముజాహిద్, రంతు బాషా,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రలో చిట్వేలి వైసిపి నేతలు

విశాలాంధ్ర-చిట్వేల్: రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి 11వ ఒంటిమిట్ట కోదండ రామస్వామి మహా పాదయాత్ర సందర్భంగా నందలూరు వద్ద చిట్వేలి వై ఎస్ ఆర్ సిపి నాయకులు చిట్వేల్ ఉప సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లిశెట్టి వెంకటరమణ, రమణారెడ్డి, నవీన్, సుబ్రమణ్యం పాల్గొని అమర్నాథ్ రెడ్డికి పూల మాలవేసి సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శ్రీరంజన్‌రెడ్డికి వైసిపి నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన వైసిపి నాయకుడు ఇటీవల కాలంలో కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరంజన్‌రెడ్డిని శనివారం మున్సిపల్ వైసిపి ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, శీను యాదవ్, చెర్లోపల్లి శ్రీనివాస రెడ్డి, గంగరాజులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి కనుక్కుని అధైర్యపడొద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాగా విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవాలని తెలిపారు.

అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలి

జనసేన సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్

విశాలాంధ్ర-వేంపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని జనసేన సీనియర్ నేత డాక్టర్ రవిశంకర్ అన్నారు. ఈ సందర్భంగా వేంపల్లిలో శనివారం ఆయన అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ విశాల భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పాదుగొలిపిన మహనీయుడు బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగానికి రూపకల్పనలో మూల స్తంభంగా నిలిచారన్నారు. అణగారిన వర్గాలకు, మహిళలకు, కార్మిక వర్గాలకు చట్టబద్ధమైన హక్కులు లభించాయి. మన రాజ్యాంగంలో బిఆర్ అంబేద్కర్ పొందుపరిచిన అంశాలే కారణం. ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఈ తరం తప్పనిసరిగా రాజ్యాంగ రచనలో అంబేద్కర్, ఆయన బృందం పాటించిన విలువలు గురించి తెలుసుకోవాలి. ఆ స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే..

నిధులు మంజూరుకు పుత్తా చైతన్య వినతి..



విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధి లోని కొప్పర్తి పారిశ్రామిక వాడ అభివృద్ధితోపాటు సర్వరాయ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే చైతన్య శనివారం రాజధాని అమరావతిలో సీఎంను మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా పుత్తా చైతన్యను ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి సమస్యలకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

జెడ్పీ సమావేశంలో పాల్గొన్న లతారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతా రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు, ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలో చేపట్టాల్సిన ముఖ్యమైన పనుల గురించి ఆమె ప్రస్తావించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. కూటమి పాలనతో పులివెందులను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆమె వెల్లడించారు.

కెవికె ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: రాష్ట్రీయ కెమికల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆర్.సి.ఎఫ్) సంస్థ సహకారంతో, ఊటుకూరు కేవీకే వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఇప్పపెంట గ్రామంలో పశుసంవర్ధకశాక వారు ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే పశువిజ్ఞాన శాస్త్రవేత్త, సురేష్ కుమార్ రెడ్డి చింతకొమ్మదిన్నె మండల సహాయక సంచాలకులు శ్రీధర్ లింగారెడ్డి పాల్గొని రైతులకు పశువుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం శిబిరంలో పశువైద్య అధికారి శివరామి రెడ్డి గ్రామంలోని పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సుమారు 90 పశువులకు వివిధ వ్యాధులపై చికిత్స, ఖనిజ మిశ్రమాల పంపిణీ, డివార్మింగ్, చర్మవ్యాధుల నిర్ధారణ వంటి సేవలను అందించారు. పాలు ఉత్పత్తి తగ్గడల, పాదవ్యాధులు, జీర్ణ సమస్యలు వంటి సమస్యలకు తక్షణ చికిత్స ఇచ్చారు. అనంతరం పశువుల రిప్రొడక్షన్ మేనేజ్‌మెంట్‌ను మెరుగుపరచేందుకు కృత్రిమ గర్భధారణ (ఏఐ) కార్యక్రమాన్ని నిపుణుల బృందం నిర్వహించారు. హీట్ డిటెక్షన్, పోషకాహార నిర్వహణ, ఖనిజాల ప్రాముఖ్యతపై రైతులకు సవివరంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఇప్పపెంట గ్రామ సచివాలయ సిబ్బంది నరేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

రాగి వైరు చోరులు అరెస్టు..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండలం కలమల్ల పోలీసు స్టేషన్ పరిధిలోని ఇల్లూరు గ్రామ పొలాలతో పాటు జమ్మలమడుగు, ముద్దనూరు, కొండాపురం, పెద్దముడియం మండలాల్లోని వ్యవసాయ పొలాల్లో 3 పేస్ కేబుల్ వైర్లతోపాటు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి వైరును దొంగలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు కలమల్ల ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణం యానాది కాలనీకి చెందిన తీకారపు ఆసోబు (ఉరఫ్ అశోక్) తీ కారపు రాము, మల్లికా సుబ్బారాయుడు ఇల్లూరు గ్రామ రైల్వే బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రాగి వైరును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీరిని కమలాపురం న్యాయస్థానం లో హాజరు పరిచినట్లు ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి వివరించారు. సమావేశంలో ఏఎస్ఐ ప్రభాకర్ పాల్గొన్నారు.

భూగర్భ జలాలను పెంచుదాం.. కరువును పారద్రోలుదాం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: వర్షాల సమయంలో వృధాగా పోయే నీటిని చెరువులకు, కుంటలకు మళ్లించి నీటిని నింపి భూగర్భ జలాలను పెంచి కరువును పారద్రోలదాం అని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కనికలగట్టు అనుకుని ఉన్న తాళ్లచెరువులోని గంగకు వరలక్ష్మి భక్తిశ్రద్ధలతో జలహారతి పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాల సమయంలో చెరువులకు, కుంటలకు మళ్లించి నిండిన తరువాత అదనపు నీటిని వదిలేద్దామని సూచించారు. ఇక వ్యవసాయ సాగుకు ఇబ్బందులు ఉండవన్నారు. వ్యవసాయ రంగానికి మహర్దశ వచ్చిందన్నారు. చెరువుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగమాల రఘునాధరెడ్డి, విశ్వనాథ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి శేఖర్, కొలవలి సుబ్బరామిరెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందులలో అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక పాత బస్టాండు సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేరంగుల ప్రశాంత్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారతరత్న భారత రాజ్యాంగ శిల్పి నవయుగ భారత దేశ దిశానిర్దేశి అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో ఆయన పొందుపరిచిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని భారత సమాజంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని తెలిపారు. భారత రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల మూలంగా ప్రస్తుత పోటీ ప్రపంచంలో భారతదేశాన్ని శిఖరాగ్రంలో నిలబడంలో రిజర్వేషన్లు ఎంతో దోహదపడు తున్నాయని అన్నారు. అట్ట అడుగు బలహీన వర్గాల రాజ్యాంగం ఫలాలు అందాలంటే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భావజాలంతో రాజ్యాంగాన్ని అమలు చేయాలని రాజ్యాంగాన్ని నిజమైన స్ఫూర్తితో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సోమలూరు రాజా, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాయలసీమ ఇన్చార్జి ఆంజనేయులు, ఉద్యోగ సంఘ నాయకులు భాస్కర్ గంగరాజు, సుధీకర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో..

స్థానిక పాత బస్టాండు ప్రాంతంలో శనివారం వైసిపి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం బడుదు, బలహీన వర్గాలకు అంబేద్కర్ అందించిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమం లో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే ఇబ్బందులు తప్పవు: అర్బన్ సీఐ సీతారామి రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ర్యాగింగ్ చేస్తే ఇబ్బందులు తప్పవని అర్బన్ సిఐ సీతారామిరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఏపీఐఐఆర్ఎల్ క్యాంపస్‌లో ఉన్న హార్టికల్చర్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవైనా విద్యార్థులకు సమస్యలు ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలన్నారు. పలు సెక్షన్ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా బైక్ నడప వద్దన్నారు.బైక్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ కచ్చితంగా ధరించాలన్నారు. ఇతర విషయాలపై కాకుండా, చదువుపై శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. కానిస్టేబుల్ సర్వద శక్తి యాప్, చట్ట విరుద్ధమైన కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొంటే ఎదురయ్యే ఇబ్బందుల గురించి అవగాహన కల్పించారు. కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ జీవన, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ రమేష్ నాయుడు, సూపరింటెంట్ రామచంద్రారెడ్డి, ఏఎస్ఐ వర్మ, కానిస్టేబుల్ శీను, కాంట్రాక్ట్ లెక్చరర్స్, పిడి విష్ణు ప్రసాద్, అప్పాన్స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు. స్థానిక బైపాస్ రోడ్డు పై జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దేరంగుల జగదీష్ పూలమాలలు వేసి ఆయన జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చారు. మానవత్వం, స్వేచ్ఛ, న్యాయం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రసాద్, ఆదినారాయణ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ వి'మానం' తీసిన మోడీ

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ వి'మానం' ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసివేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగు రోజుల నుండి ఇండిగో విమాన సంస్థ ద్వారా నడవాల్సిన సుమారు 15 వందల విమానాలను అర్ధాంతరంగా రద్దు చేశారన్నారు. దీంతో దేశ విదేశాల్లో ఉన్న ఇండిగో విమానాల ప్రయాణికులు నరకయాతన పడుతున్నారన్నారు. పర్యవసానంగా ప్రజలు ఊహకందని విధంగా నష్టపోయారన్నారు. కనీసం విమాన సర్వీసులు కూడా నడపలేని చేతకాని ప్రధానిగా నరేంద్ర మోడీ మిగిలిపోతున్నాడని ఆరోపించారు. దేశంలో రష్యాధ్యక్షుడు పుతిన్ పర్యటిస్తున్నప్పటికీ, పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నా కూడా మత విద్వేష పాలకుడు, నరేంద్ర మోడీ ప్రభుత్వం విమాన ప్రయాణికుల గురించి పట్టించుకోవడం దారుణమన్నారు. బిజెపి ప్రభుత్వానికి అస్తమయ సమయం ఆసన్నమైందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

విశాలాంధ్ర-పులివెందుల: మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు స్థానిక ముద్దనూరు రోడ్డు నందు గల హొటళ్లు, నుండి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే సదరు అంగడి, హొటల్‌కు లైసెన్సులను రద్దు చేసి అపరాధ రుసుము విధిస్తామన్నారు.

రామాపురం ఎస్ఐగా శివకుమార్

విశాలాంధ్ర-రామాపురం: అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం ఎస్ఐగా బి.ఎం. శివకుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన మదనపల్లె. టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై రామాపురం మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు మరియు కోడిపందాలు, జూదాలు, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, బెల్టు షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలో ఉంచాలి

మంత్రి మండిపల్లికి వినతి

విశాలాంధ్ర-సిద్ధవటం: సిద్ధవటం మండలంలోని పలువురు టిడిపి నాయకులు సిద్ధవటం ఒంటిమిట్ట రెండు మండలాలను కడప జిల్లా లోనే ఉంచాలని కోరుకుం టూ రవాణా మరియు యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌ని రాయచోటి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం కలిసి వినతి పత్రం అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించి మీ రెండు మండలాల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తామని తగిన విధంగా న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ ఎక్స్ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మాజీ క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ రామా నాయుడు, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, మాధవరం వన్ యూనిట్ ఇంచార్జ్ పెగడ హరి ప్రసాద్ తదితర టిడిపి నాయకులు కలిశారు.

చంద్రబాబు ప్రభుత్వానికి భూదాహం అనే మాయ రోగం పట్టుకుంది: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వానికి భూదాహం అనే మాయ రోగం పట్టుకుందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారిగా ప్రవర్తిస్తున్నాడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం విజయవాడలో ప్రెస్ క్లబ్‌లో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన రాజధాని అమరావతి కోసం రెండో విడత భూ సమీకరణ కోసం డిసెంబర్ రెండో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 252 కు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తులసి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సచివాలయం కేవలం 28 ఎకరాలలో నిర్మించబడిందని, సచివాలయం ,రాజభవన్ ,అసెంబ్లీ, హైకోర్టు అన్నీ కలిపి కూడా 300 ఎకరాలకు మించి విస్తీర్ణం ఉండదన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్లో 2015 లోనే 29 గ్రామాల పరిధిలో 29వేల 422 మంది రైతుల వద్ద నుండి 34 వేల ఎనిమిది వందల ఇరవై మూడు ఎకరాలు భూ సమీకరణ చేయబడిందని, దీనికి తోడు 18,925 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని మొత్తం 53 వేల 748 ఎకరాలు తొలివిడతలోనే రాజధాని కోసం భూ సమీకరణ చేయబడిందన్నారు. తెలంగాణ సచివాలయం కేవలం రెండు సంవత్సరాలలో, భారత పార్లమెంటు భవనం కేవలం మూడు సంవత్సరాల్లో నిర్మించబడిందన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్లో గత పది సంవత్సరాలుగా రాజధాని నిర్మాణపు పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయన్నారు.

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో శనివారం దివ్యాంగులకు నిత్యాసరాలను పంపిణీ చేశారు. అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాల సందర్భంగా లాయర్ కరుణాకర్ రెడ్డి తండ్రి ఎన్‌వి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం సుమారు 30 కుటుంబాలకు నిత్యాసర సరుకులను అందజేశారు. అనంతరం లాయర్ కరుణాకర్ రెడ్డిని దివ్యాంగుల దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు విశిష్ట అతిథిగా విచ్చేసిన అభ్యుదయ కవి, సంఘ సేవకులు నక్కలపల్లి కొండారెడ్డి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం సమాజంలోని అన్ని వర్గాలు కృషి చేయాలని, మానసిక వికలాంగులలో తరచూ వచ్చే ఫిట్స్, మూర్ఛ వ్యాధి నయం చేసేందుకు మానసిక వైద్య నిపుణులచే ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వారికి స్వస్థత చేకూర్చేందుకు తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి, దివ్యాంగులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ పరిధిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోటేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా కార్యక్రమాలు శనివారం ఘనంగా ముగిశాయి. వారం రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ఆమె సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూట్ వారికి సమర్పించారు. ఈ సేవా కార్యక్రమాలలో విద్యార్థులకు సైన్స్ ప్రాజెక్టుల్లో సహాయము, ప్రోత్సాహక సెషన్లు, నది శుభ్రత, స్వచ్ఛభారత్, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు, యోగ, ఆరభద్రత ఆరోగ్య పరిశుభ్రత, బాలవిద్య, మహిళల భద్రత వంటి అంశాలపై ప్రజలకుఅవగాహన కల్పించినట్లు కోటేశ్వరి తెలిపారు. చివరి రోజు ముగింపు సమావేశం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, జిల్లా సమన్వయ అధికారి ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

విశాలాంధ్ర-బద్వేలు: దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగదాసరి ఇమ్మానుయేలు, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, బద్వేల్ పట్టణ కార్యదర్శి బాల ఓబయ్య లు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం సమాన హక్కులు విద్య అభివృద్ధి స్వేఛ్ఛసమానత్వం వంటి సమాజానికి అందించాలని మహిళలకు కార్మికులకు పేద బడుగు బలహీన వర్గాల కోసం సమాజ పురోగతికి మూల స్తంభంగా నిలచిన గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. అలాగే భారత రాజ్యాంగాన్ని సవరణ పేరుతో నేడు పాలక ప్రభుత్వాలైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడిచే విధంగా సవరణ పేరుతో చేస్తున్న తీరు మార్చుకొని మహిళల కోసం చట్టాల కోసం కార్మికుల కోసం పనిచేయాలని లేనిపక్షంలో జరగబోవు రోజుల్లో పాలకులకు పుట్టగతులు ఉండవని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి పడిగా వెంకటరమణ నాయకులు ప్రసాద్ పెంచలయ్య కృప వెంకటయ్య లచ్చుమ్మ విజయరాజు ఏసన్న నరసింహ పాల్గొన్నారు.

మైదుకూరులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సామాజిక సంస్కర్తలలో ఒకరైన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న మహాపరినిర్వాణ్ దివస్‌గా జరుపుకుంటారని, భారత రాజ్యాంగ నిర్మాతగా సామాజిక సంస్కర్తగా, ఆర్థికవేత్తగా న్యాయవేత్తగా ఆయన దేశానికి, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు స్మరించుకోవాలని ఆయన ఆశయాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గోశెట్టి రామమోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగారపు చంద్రశేఖర్, మైదుకూరు మండల శాఖ అధ్యక్షుడు గోవిందిన్నె కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు కొలకాని ఆనందరావు, మూదె సురేంద్రనాయక్, రాజేంద్రప్రసాద్, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పెద్దమండెం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పెద్దమండ్యం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలహారం వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1948 సంవత్సరంలో మానవ హక్కుల కల్పించినప్పుడు ప్రజలందరూ జీవించే హక్కు వచ్చిందని చాలా సంతోషించారు అయితే మానవ హక్కులను ఐక్యరాజ్యసమితి ఇవ్వక మునుపే 1920 సంవత్సరంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మానవ హక్కులను కల్పించడం జరిగింది. దీని ద్వారా అందరితో సమానంగా జీవించే హక్కు స్వేచ్ఛగా, సమానత్వంగా కులాలకు అతీతంగా నడిచే హక్కు నీరు తాగే హక్కు కల్పించారు. భారత రాజ్యాంగం అందించి దేశంలోని కులమత వర్ణ భేదాలు లేకుండా అందరికీ స్వేచ్ఛ సమానత్వం, సోదర భావం, ప్రజాస్వామ్య గణతంత్ర భావజాల విలువలను రాజ్యాంగంలో పొందుపరిచినందుకుగాను ఐక్యరాజ్య సమితి ఆయన పుట్టినరోజును విజ్ఞాన దినోత్సవం(వరల్డ్ నాలెడ్జ్ డే) గా జరుపుతున్నది. భారత రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

ప్రత్యేక కమిషన్‌తో బీసీ కులగణన చేపట్టాలి

బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు

విశాలాంధ్ర-మదనపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక కమిషన్ ద్వారా బీసీ కుల గణన నిర్వహించాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు డిమాండ్ చేశారు. శనివారం బహుజనసేన ఆధ్వర్యంలో స్థానిక అక్షయ ఫంక్షన్ హాల్ నందు బిసి సదస్సు నిర్వహించారు. ముందుగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించి, బీసీ బిల్లు కోసం, బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణలో సాయిఈచారి ఆత్మహత్య చేసుకోవడం విచారకరమని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సదస్సులో బీసీ నాయకులు డివి రమణ, రెడ్డిబాబు, బడిగించల చంద్రమౌళి, సయ్యద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల తరహాగా రాష్ట్రంలోను జనగణనలో కులగణన చేపట్టాలని, ఆ దిశగా స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ కాక కాలెల్కర్, డిపి మండల్, మురళీధర్ రావు కమిషన్ సిఫార్సులు 52 శాతం పైగా బీసీలకు వాటా రావాలని ముందుగానే రిపోర్ట్స్ ఉన్నా ఇంతవరకు అమలు జరగకపోవడం రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ, రాజ్యాంగ ఆమోదాలు ఎదురు చూస్తున్నప్పటికీ, అడ్డంకులు కొనసాగుతున్నప్పటికీ, బీసీలను రక్షించడానికి రాష్ట్ర స్థాయిలో నిర్ణయాత్మక కార్యనిర్వాహక చర్య సాధ్యమని పక్క రాష్ట్రాల తెగింపు చూసి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలని హితవు పలికారు. ఏపిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలోపు బీసీ కులగణన చేపట్టాలన్నారు. ఈ సదస్సులో బీసీ నాయకులు నాగరాజు, మల్లిక, ముత్తూరాశి హరికృష్ణ, గంపల గంగరాజు, శివకుమార్, సుబ్బు, కృష్ణయ్య, రమేష్ యాదవ్, రమణ, మేరీ శ్రీదేవి, అబ్రహం, మాథ్యూ హేడెన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గొప్ప దేశభక్తుడు

విశాలాంధ్ర-మదనపల్లి: భారత రాజ్యాంగ శిల్పి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప దేశభక్తుడు అని, ఆయన 69వ వర్ధంతిలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం స్థానిక బెంగళూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద, అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా, బాస్ ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ కు జోహార్లు చెబుతూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపారమైన తన జ్ఞాన సంపదతో పాటు తన సర్వస్వాన్ని దేశం కోసమే అంకితం చేసిన అంబేద్కర్ కంటే గొప్ప దేశభక్తుడు మరొకరు ఉండరని, ఆయన దేశానికి చిరస్మరణీయమైన సేవలు అందించారన్నారు. బాస్ అధినేత పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశంలో పుట్టడం, ఈ నేల చేసుకున్న అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్, కోశాధికారి నీరుగట్టి రమణ, ప్రధానోపాధ్యాయులు గంపల శ్రీనప్ప, కరాటే శ్రీనివాసులు తోపాటు బాస్, వీసీకే నాయకులు మంచూరి మారెప్ప, వై. గంగాధర్, రెడ్డిప్రసాద్, సొన్నికంటి రెడ్డెప్ప, దేగాని రమణ, జి.వి. రమణ, రాయల్ సూరీ, బండకోట రవి, జి. గంగులప్ప, సయ్యద్ బాషా, తెట్టు శ్రీనివాసులు, రవిశంకర్, జనార్దన్, కృష్ణ, నారాయణ, క్రాంతి, స్వయంకృషి గంగాధర్, భాను, పృథ్వీరాజ్ అంబేద్కర్, రాజేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేశారు.

యువకుడిపై వేట కొడవలితో దాడి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని గద్దగుండ్ల రాచపల్లికు చెందిన గంగరాజపై సురేష్ అనే వ్యక్తి శనివారం వేట కొడవలితో దాడి చేశారని ఎస్సై రవీంద్రబాబు తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గాయపడిన గంగరాజ తన చెల్లెలి పిల్లలను వదలడానికి అంగన్వాడి కేంద్రానికి వెళ్లాడని అంగన్వాడి కేంద్రం పక్క ఇంటిలో సురేష్ అద్దెకు ఉంటున్నాడని పిల్లలను వదలడానికి వెళ్లిన గంగరాజ పై సురేష్ అనే వ్యక్తి గంగరాజ సెల్ ఫోన్ అడగగా నా సెల్ ఫోన్ ఎందుకు ఇస్తాను అని గంగరాజ అనడంతో దీంతో ప్రతిరోజు మా ఇంటికి వచ్చి తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో గంగరాజపై వేట కొడవలితో దాడి చేశారని దీంతో గంగరాజ ఎడమ చెయ్యి కి పెద్ద గాయం అయింది దీంతో చుట్టుపక్కల ఉన్నవారు హుటాగొట్టిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేయించారని అనంతరం పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. రిమ్స్ లో సరైన పరికరాలు లేకపోవడంతో తిరుపతికి తరలించినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు సురేష్ పై కేసు నమోదు చేసి అదుపులో తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

మజీద్ నిధులు కాజేసిన మాజీ ఎంపీటీసీ సస్పెన్షన్

విశాలాంధ్ర-గాలివీడు: తూముకుంట పంచాయతీ కస్పాలోని మజీద్ అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేసిన తూముకుంట మాజీ ఎంపీటీసీ,టిడిపి నాయకుడు ఎం.పాపాసాహెబ్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల టిడిపి అధ్యక్షుడు కుమార్ రెడ్డి ప్రకటించారు.ఈ మేరకు స్థానిక కార్యాలయంలో టీడీపీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వక్ఫ్‌బోర్డు విడుదల చేసిన రూ.12 లక్షల నిధులు, అలాగే దాతల నుంచి సేకరించిన మరికొంత మొత్తాన్ని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించారనే గ్రామస్థుల ఫిర్యాదు నేపథ్యంలో తాను గ్రామానికి వెళ్లి విచారణ జరిపినట్లు తెలిపారు. విచారణలో కూడా నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలిందని,ఈ విషయంపై

పాపాసాహెబ్‌ను రెండు సార్లు హెచ్చరించినా స్పందించలేదన్నారు.పార్టీ పేరు చెప్పుకొని ఎవరైనా అక్రమ వసూళ్లు చేస్తే తీవ్రంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిధుల దుర్వినియోగంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మొహ్మద్ రియాజ్, శ్రీనివాసరాజు, భద్రప్ప నాయుడు,మాజీ వక్ఫ్‌బోర్డు సభ్యుడు మహబూబ్ బాషా,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ

విశాలాంధ్ర-బి.కోడూరు : బద్వేల్ నియోజక వర్గంలోని వ్యవసాయ శాఖకి సంబందించిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల పరిశోధన కేంద్రముని పరిశీలించి రైతన్నలకు నాణ్యమైన విత్తనాలు , ఎరువుల వాడకాన్ని అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని, రైతు శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా ఉండాలని, ల్యాబ్ కి సంబందించిన ఏమైనా సమస్యలు ఉంటే వ్యవసాయ శాఖా అధికారులకు, గౌరవ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేవిధంగా కృషి చేస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ తెలియజేశారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - సుండుపల్లె : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రమౌళి, డీసీసీబీ డైరెక్టర్ మలెపాటి సురేష్ నాయుడు,అధికార ప్రతినిధి కిరణ్ నాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మంగిరి సురేష్,ఎమ్మార్పీఎస్, ఎంపీఎస్, మాల మహానాడు ప్రజా సంఘ నాయకులు బండి ఈశ్వర్‌లు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

జడ్పీ సమావేశంలో మండల సమస్యలపై ఎంపీపీ రాజమ్మ గళం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలోని ప్రధాన సమస్యలపై జడ్పీ సమావేశంలో మండల ఎంపీపీ రాజమ్మ గళం ఎత్తారు, గత కొన్ని సంవత్సరాలుగా డబల్ రోడ్డు విషయంలో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అర్థాంతరంగా ఆగిపోయిన రోడ్డు పనులను ప్రారంభించి ప్రజలకు వసతులు కల్పించాలన్నారు. అలాగే కెనరా బ్యాంకు వద్ద చినుకు పడితే మడుగుల సుండుపల్లె పించా ప్రధాన రహదారి దర్శనమిస్తోందన్నారు. జడ్పీ సమావేశంలో అధికారులు స్పందిస్తూ గతంలో సుండుపల్లి రాయచోటి డబల్ రోడ్డుకు గుత్తేదారులకు బిల్లులు రాక పోవడంతో ఆగిపోయిందని కొత్తగా రెండు కోట్ల 75 లక్షలు మంజూరు అయ్యాయని తొందరలో టెండర్లుకు పిలిచి పనులను ప్రారంభిస్తామన్నారు.అలాగే కెనరా బ్యాంకు వద్ద 19 లక్షలు మంజూరు అయిందని టెండర్లు పూర్తఅయాని వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తారు అన్నారు.

రైతులందరూ సుభిక్షంగా ఉండాలి

నిండు కుండతో కళలాడుతున్న పోలి చెరువు జల హారతి ఇచ్చిన చమర్తి జగన్మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: నియోజకవర్గం వ్యాప్తంగా రైతులంతా సుభిక్షంగా ఉండాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆకాంక్షించారు. శనివారం రాజంపేట పట్టణ సమీపాన ఉన్న పోలి చెరువు ఇటీవల తుఫాన్ ప్రభావంతో నిండిన చెరువును పరిశీలించారు. అనంతరం నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వర్ నాయడు ఆధ్వర్యంలో చమర్తి జగన్ మోహన్ రాజు జల హారతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ మదు, ఏఎంసీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,వైస్ చైర్మన్ చంగల్ రాయుడు,నీటి సంఘం మాజీ చైర్మన్ కొవ్వూరు సుబ్బయ్య నాయుడు,వైస్ చైర్మన్ పసుపులేటి పెంచలయ్య, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్ నాయుడు, కో-క్లస్టర్ కామినేని సతీష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున్ నాయుడు, సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, నాగినేని దివాకర్, దాసరి కళాధర్, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, కోవూరు మల్లికార్జున నాయుడు, నాగినేని నవీన్,నాగినేని సుధీర్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రామ్నగర్ నరసింహ,సన్నపనేని రమేష్, మేడికొండు వెంకటేశ్వర్లు, కోవూరు మహేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు సన్నద్ధం కావాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: వాతావరణ మార్పులకు అనుగుణంగా ఆహార భద్రత జీవనోపాధి స్థిరత్వాన్ని పెంపొందించడమే ఏడి ఏపీటి ఫోర్ ఆర్ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పేర్కొన్నార. శనివారం అడాప్ట్ 4ఆర్ ప్రాజెక్ట్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ నరసింహారెడ్డి, అన్నమయ్య జిల్లా ట్రైనీ అసోసియేట్ చందన, యశోద తో కలిసి మార్కెట్ కమిటీ ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్ మాట్లాడుతూ అడాప్ట్ ఫోర్ ఆర్ ప్రాజెక్టు కింద లక్కిరెడ్డిపల్లి మండలంలో 20 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారని ఈ గ్రామ పంచాయతీలను స్థానిక వనరులు, కమ్యూనిటీ ఆధారిత భాగస్వామ్యం ప్రణాళికలు రూపొందిస్తారన్నారు. అనంతరం లక్కిరెడ్డిపల్లి మార్కెట్ ప్రాంతాన్ని అడాప్ట్ ఫోర్ ఆర్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ నరసింహారెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ రాజశేఖర్, రైతు సాధికారత సిబ్బంది చంద్రమోహన్ రెడ్డి, గంగిరెడ్డి, నరసరాజు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ సమావేశంలో గళం విప్పిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అబివృద్ధిలో వెనుక బడిఉంది నిధులు కేటాయించి అబివ ృద్ధికి సహకరించాలని ఉమ్మడి కడప జిల్లా సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ గళం విప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు పలు కీలకమైన అంశాలను సమావేశం దృష్టికి తీసుకుపోయారు.జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు వారిని అన్ని విధాలా అదుకోవాలని సమావేశం దృష్టికి తీసుకుపోయారు.

రచయితల సంఘం నిర్వహణలో కవి సమ్మేళనం :మూల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలుగులో తొలి ప్రబంధానికి శ్రీకారం చుట్టిన ఆంధ్ర కవితా పితామహుడు అల్లసాని పెద్దన నడయాడిన పెద్దన పాడులో అల్లసాని పెద్దన విగ్రహం ఏర్పాటు చేస్తున్న సందర్బంగా వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం నిర్వహణలో కొత్తపు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దనపాడు శివాలయంలో జనవరి 3వ తేదీ శనివారం శతాధిక కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. 'అల్లసాని పెద్దన జీవితం - సాహిత్యం' అనే అంశంపై కవులు పద్యాలు గాని, కవితలు గాని రాయవచ్చుని, ఐదు పద్యాలు లేక 20 లైన్లలో కవిత గాని డిసెంబర్ 30వ తేదీ లోపల పంపవలసి ఉంటుందని, పాల్గొనే కవులను శాలువా, జ్ఞాపికతో సత్కరిస్తారని, పద్యాలు, కవితలు పంపాలనుకునేవారు 7700003399 నంబరుకు వాట్సప్ చేయాలని, ఆపైవచ్చిన కవితలు స్వీకరించబడవని అన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-గుర్రంకొండ : దివ్యాంగులు అన్ని రంగాలలో ప్రోత్సహించాలని ఎంఈఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ . విభిన్న ప్రతిభావంతులు మేధావులేనని తెలిపారు సమాజంలో వికలాంగు తత్వాన్ని మరచి టెక్నాలజీని ఉపయోగించాలన్నారు నేటి సమాజంలో వికలాంగులే దివంగులే పట్టుదలతో అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ఇదే దృఢ సంకల్పంతో రాణించాలని ముఖ్యంగా తలిదండ్రులు పిల్లల పట్టా శ్రద్ధ వహించి వారి ప్రోగ్రతికి దిశా నిర్దిశ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమాదేవి మౌనిక కుమారి పాల్గొన్నారు.

దివ్యాంగులకు రాజకీయంగా రిజర్వేషన్ కల్పించాలి : రాష్ట్ర అధ్యక్షుడు రంగారెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: దేశంలోని దివ్యాంగులకు రాజకీయ పదవుల్లో రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వంగిమల్ల రంగారెడ్డి కోరారు. రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్‌లో శనివారం ప్రపంచ దివ్యాంగుల 66 సంవత్సరాల సందర్భంగా బహిరంగ సభలో రంగారెడ్డి మాటా ్లడుతూ దివ్యాంగుల సర్టిఫికెట్లలో చాలావరకు నకిలీలు ఉన్నాయని డాక్టర్లు ఇష్టారాజ్యంగా అనర్హులకు కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ గడికోట చెన్నారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రోటరీ క్లబ్ వ్యవస్థాపకులు కృష్ణరాయల్ మాట్లాడుతూ దివ్యాంగులకు తాము ఎంతో తోడ్పాటు అందిస్తామన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో దివ్యాంగులకు ప్రత్యేక భవనం కోసం అధికార పార్టీ నాయకులు అధికారులు క ృషి చేయాలన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి దివ్యాంగుల హాజరయ్యారు. సమావేశం అనంతరం దివ్యాంగులందరికీ దాతలు దుప్పట్లు పంపిణీ చేశారు.

గ్రామ సీమల అబివృద్ధికి విజన్ యూనిట్లే కీలకం - ఎమ్మెల్యే, చైర్మెన్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గంలో గ్రామ సీమల అబివ ృద్ధికి విజన్ యూనిట్లే కీలకం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎస్.ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలో రూ.7 లక్షలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు,25 లక్షలు రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులు మొత్తం రూ.32తో విజన్ యూనిట్ నిర్మాణం కొరకు శనివారంఎమ్మెల్యే,చైర్మెన్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డిఇఇ తిప్పన బాలనరసిం హులు,ఎపిడి మృత్యుంజయరావు,పిఆర్ ఎఇ శివసాయి కుమార్ రెడ్డి,అర్బన్ సిఐ చంద్రశేఖర్,ఎఓ చంద్రబాబు,మురళీధర్ గౌడ్,బండారు సుభద్రమ్మ,పొన్నాటి వాసు దేవరెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి,నీలకంతయ్య, పులెల రమేష్ బాబు,వై మునిపెంచల్ రెడ్డి, పోలిరెడ్డి కేశవరెడ్డి,పోకల మణి, మౌలా పఠాన్,గుండాల్ రెడ్డి,తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి,సుకుమార్ రెడ్డి,తళ్లెం రమణారెడ్డి,రామరాజు,ఎన్ఎస్ఆర్, పోగూరు శివయ్య తదితరులు పాల్గొన్నారు.